
www.suryaa.com cinema@suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
# సూర్య చిత్ర
ENTERTAINMENT UNLIMITED
శుక్రవారం 8 మార్చి 2024









# శివోహం...
# భక్తి రస చిత్రాలు

# శివోహం...భక్తి రస చిత్రాలు

తెలుగు సినీ చరిత్రలో ఆ మహాశివుడి పాత్రను వేయడానికి ఎంతోమంది నటులు పోటీపడేవాళ్లు. వైవిధ్యమైన కథలతో దర్శకులు సైతం నీలకంఠున్ని తెరమీద చూపించాలనే లక్ష్యంతో సినిమాలను తీసేవాళ్లు. ప్రపంచ చలనచిత్ర చరిత్రలో అత్యధిక పౌరాణిక చిత్రాలను నిర్మించిన ఘనత ఖచ్చితంగా తెలుగు వారిదే. కాలగమనంలో పౌరాణిక చిత్రాలు నాటకాల ప్రభావం నుండి బయట పడి అస్థిత్వాన్ని ఏర్పరచుకున్నాయి. శ్రీరాముడు, శ్రీకృష్ణుడి కథలతో పాటు పరమశివుడు ప్రధాన పాత్రధారిగా, సత్రధారిగా తెలుగులో కొన్ని పౌరాణిక సినిమాలు వచ్చాయి. ఇవన్నీ మనకు ప్రత్యేకమైనవి.

మార్చి 8న శివరాత్రి సందర్భంగా...

సినిమాల్లో శివుడి పాత్ర తొలిసారిగా కనిపించింది సతీ అనసూయ (1935)చిత్రంలో అని చెప్పాలి. తెలుగు సినిమా చరిత్రలోనే తొలిసారిగా ఒక మహిళ... దాసరి కోటిరత్నం నిర్మాతగా మారి తీసిన చిత్రం ఇది. అరోరా ఫిల్మ్ కార్పొరేషన్తో ఆమె ఈ సినిమా తీశారు. అహిన్ చౌదరి దర్శకుడు. సినిమాలో టైటిల్ రోల్ ఆమే పోషించారు. ఈ చిత్రంలో శివుడి పాత్ర పోషించిన నటుడి వివరాలు లభ్యం కాలేదు. సతీ అనసూయ పేరుతోనే మరో రెండు చిత్రాలు వచ్చాయి. 1957లో విడుదలైన సతీ అనసూయలో అంజలీ దేవి అన సూయగా నటించారు. ఇందులో అమరనాథ్ ఈశ్వరుడిగా చేశారు. 1971లో మరోసారి వచ్చిన సతీ అనసూయలో జమున టైటిల్ పాత్ర పోషించారు. ఇం దులో ప్రభాకరరెడ్డి శివుడి పాత్రతో భక్తిని వెదజల్లారు. పరమశివుడు కథానాయకుడిగా కొన్ని సినిమాలు వచ్చాయి. వాటిలో తొలి సినిమా పార్వతీ కల్యాణం. ప్రతిభా సంస్థను నెలకొల్పి ఘంటసాల బలరామయ్య నిర్మించిన తొలి చిత్రం ఇది. 1941లో వచ్చిన పార్వతీకల్యాణంలో బలరామయ్య అన్నయ్య రాధా కృష్ణయ్య శివుడిగా, తమ్ముడు శేషాచలం నారదుడిగా నటించారు. శాంతకు మారి పార్వతిగా నటించారు. మద్రాసులోని వేల్ పిక్చర్స్ స్టూడియోలో ఈ చిత్ర నిర్మాణం జరిగింది. 1962లో పార్వతీకల్యాణం పేరుతో మరో చిత్రం వచ్చింది. ఇందులో బాలయ్య శివుడిగా నటించారు.

పరమేశ్వరుని శక్తిసామర్థ్యాలను, భార్య పట్ల ఆయనకున్న అభిమానాన్ని నిరూ పించే చిత్రాలు ఒకే టైటల్‌తో రెండుసార్లు వచ్చాయి. 1941లో తొలిసారిగా వచ్చిన దక్షయజ్ఞం చిత్రంలో శివుడిగా సదాశివరావు, దాక్షాయణిగా కృష్ణవేణి నటించారు. 1962లో దక్షయజ్ఞం పేరుతోనే మరో చిత్రం వచ్చింది. అప్పటికే అనేక పౌరాణిక పాత్రలు పోషించిన ఎన్టీఆర్ తొలిసారిగా శివుడి పాత్ర ధరిం చారు. కెవి రెడ్డి రూపొందించిన ఉమాచండీగౌరీ శంకరుల కథ చిత్రంలో మాత్రం కేవీ అభ్యర్థన మేరకు మరోసారి శివుడి పాత్ర పోషించారు ఎన్టీఆర్. ఒకప్పటి స్టార్ హీరో చదలవాడ నారాయణరావు శివుడి పాత్ర పోషించిన చిత్రం గంగా గౌరీ సంవాదం.ఎన్టీఆర్, జూనియర్ శ్రీరంజని జంటగా నటించిన శ్రీ గౌరీ మహాత్మ్యం (1956) చిత్రంలో కాంతారావు తొలిసారిగా శివుడి పాత్ర పోషిం చారు. భక్త మార్కండేయ (1956), శ్రీరామాంజనేయ యుద్ధం (1958) చిత్రాల్లో శివుడి పాత్రలు పోషించారు కాంతారావు. తెలుగు సినీ ప్రయాణంలో శివయ్యకు తిరుగు లేదు. ఆయన పాత్రను ప్రతితరం పోషిస్తూనే ఉంది. నాలుగు దశాబ్దాల తన నట జీవితంలో మూడుసార్లు శివుడి పాత్ర పోషించే అవకాశం చిరం జీవికి లభించింది. 1981లో వచ్చిన పార్వతీ పరమేశ్వ రులు చిత్రంలో తొలిసారిగా ఆయన శివుడి గెటప్‌లో కనిపించారు. హీరో యిన్ ప్రభతో కలిసి పాట పాడే సన్నివేశంలో ఆయనలా కనిపించారు. అలాగే కె.విశ్వనాథ్ దర్శక త్వంలో రూపుదిద్దుకొన్న ఆపద్బాంధవుడు చిత్రంలో కూడా ఒక నృత్య సన్నివే శంలో ఆయన శివుడిగా నటించారు. చిరంజీవి పూర్తి స్థాయిలో శివుడి పాత్ర పోషించిన చిత్రం శ్రీమంజునాథ. సాంఘిక చిత్రాల్లో యముడు, చిత్రగుప్తుడు కనిపించడం సాధారణమే! అయితే మహాశివుడు భూలోకానికి వచ్చి తన భక్తు డిని పరీక్షించడం, దుష్టులకు బుద్ధి చెప్పడం వంటి ఆసక్తికరమైన ఇతివృత్తంతో 1979లో మా ఊళ్లో మహాశివుడు చిత్రం వచ్చింది. విలన్ పాత్రలను పోషించ డంలో తమకు సాటి లేరనిపించుకున్న రావు



















గోపాలరావు ఇందులో శివుడిగా, సత్యనారాయణ ఆయన భక్తుడిగా నటించారు అందాల నటుడు శోభన్బాబు రెండు చిత్రాల్లో శివుడి పాత్రలు పోషించారు. సోమవార వ్రత మహాత్మ్యం చిత్రంలో తొలిసారిగా శివుడిగా కనిపించారు. ఆ తర్వాత ఎన్టీఆర్ నటించిన పర మానందయ్య శిష్యుల కథ చిత్రంలో కూడా శివుడిగా గెస్ట్ వేషం వేశారు శోభన్‌బాబు.

విలన్ పాత్రలతో ప్రేక్షకుల్ని భయపెట్టిన నటులు కూడా శివుడి పాత్రలు పోషించి ప్రేక్షకుల్ని ఆకట్టుకోవడం విశేషం. విలనీతో కామెడీని కలగలిపి నటించే నాగ భూషణం నాగులచవితి, భూకైలాస్ తదితర చిత్రాల్లో శివుడిగా నటించారు.








కైకాల సత్యనారాయణ కూడా రెండు చిత్రాల్లో శివుడి పాత్ర పోషించారు. 1962లో విడుదలైన స్వర్ణగౌరీ, భీష్మ చిత్రాల్లో ఆయన శివుడిగా నటించగా, మరో ప్రముఖ విలన్ రాజనాల ఉషా పరిణయం చిత్రంలో ముక్కంటిగా నటించారు. మరో విలన్ త్యాగరాజు బాలనాగమ్మలో శివుడిగా వేశారు కానీ ఆ సినిమా విడుదల కాలేదు.

కృష్ణం రాజు కూడా 'శ్రీ వినాయక విజయము'లో శివుడి పాత్రను ధరించారు మరియు ప్రముఖ శివ భక్తుడు కన్నప్ప తన సొగసైన రూపాలతో కన్నడ సూపర్ స్టార్ రాజ్‌కుమార్ నటించిన కన్నడ చిత్రం 'బెదర కన్నప్ప' యొక్క తెలుగు రీమేక్. భక్త కన్నప్ప చిత్రానికి బాపు దర్శకత్వం వహించారు మరియు ప్రభాస్ తండ్రి యు.సూర్యనారాయణ రాజు నిర్మించారు. ఈ చిత్రానికి వి.ఎస్. ఆర్ సినిమాటోగ్రఫీ అందించారు.

'శ్రీ సత్యనారాయణ మహత్యం'లో సుమన్, 'ఢమరుకం'లో ప్రకాష్‌రాజ్, 'మగరా యుడు'లో మల్లికార్జునరావు, 'ఉషాపరిణ యం'లో రాజనాల, 'మావూరులో మహాశి వుడు'లో రావుగోపాల రావు, నాగభూషణం వంటి పలువురు నటీనటులు శివగా నటించారు. భూకైలాస్', 'నాగుల చవితి', తమిళ నటుడు కమల్ హాసన్ 'లో, విజయ్ కాంత్ 'మధుర మీనాక్షి'లో ఇంకా ఎన్నో. త్రిమూర్తుల్లో ఒకరైన భోళా శంకరుని మహత్యాలకు ఆది అంతం లేదు. శివుడి పాత్రతో ఎన్ని తెలుగు సినిమాలు వచ్చినా ఆ గరళ కంఠుని రూపం ఎప్పుడూ కొత్తగా ఆసక్తిగా అద్భుతంగా కనిపి స్తూనే ఉం టుంది. శివతత్వం విశ్వమంత విశాల మైనది.. అదెప్పటికీ తెర మరుగవ్వదు.

– శ్రీధర్ వాడవల్లి , హైదరాబాద్

# భీమా వర్సెస్ గామి...
# అంతా ఆ శివయ్యకే ఎరుక

ఈసారి మహా శివరాత్రి, మహిళా దినోత్సవం రెండూ ఒకేరోజు వస్తున్నాయి. ఈ సందర్భంగా తెలుగులో రెండు క్రేజీ చిత్రాలు, ఒక మలయాళ డబ్బింగ్ సినిమాతో పాటుగా ఒక చిన్న చిత్రం విడుదల కాబోతున్నాయి. వాటిల్లో గోపీచంద్ నటించిన 'భీమా', విశ్వక్ సేన్ యాక్ట్ చేసిన 'గామి' చిత్రాలు మార్చి 8న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. ప్రమోషనల్ కంటెంట్ తోనే అందరి దృూఎష్టిని ఆకర్షించిన ఈ రెండు సినిమాల మధ్య కొన్ని సిమిలారిటీలు ఉండటం విశేషం.






మాచో స్టార్ గోపీచంద్ హీరోగా కన్నడ దర్శకుడు హర్ష తెరకెక్కించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భీమా'. ఇందులో గోపీచంద్ పవర్ ఫుల్ పోలీసాఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్స్‌గా నటించారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కె కె రాధామోహన్ నిర్మించారు. ఈ సినిమా నుంచి వచ్చిన టీజర్, ట్రైలర్, పాటలకు ఆడియెన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది.

మరోవైపు మాస్ కా దాస్ విశ్వక్ సేన్ నటించిన అడ్వెంచర్ డ్రామా 'గామి'. విద్యాధర్ కాగిత దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో చాందినీ చౌదరి కథానాయికగా నటించింది. కార్తీక్ కుల్ట్ క్రియేషన్స్పై కార్తీక్ శబరీష్ నిర్మించారు. వి సెల్యులాయిడ్ సమర్ప ణలో రాబోతున్న ఈ సినిమాకు క్రౌడ్ ఫండ్ చేశారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ ఆడియెన్స్ ను ఆకట్టుకొని, సినిమాపై ఆసక్తిని కలిగించింది.

ఇలా 'భీమా', 'గామి' చిత్రాలు రెండూ మంచి బజ్ తోనే థియేటర్లలోకి వస్తున్నాయి. శివరాత్రి పండుగ సందర్భంగా విడుదలయ్యే ఈ సినిమాల్లో పరమ శివుని ప్రస్తావన ఉండటం యాదృూఎచ్చికమనే చెప్పాలి. రెండు కథల్లోనూ సెమీ ఫాంటసీ ఎలిమెంట్స్ ఉన్నాయి. వేర్వేరు జోనర్స్ లో తెరకెక్కిన ఈ చిత్రాల్లో దేవుళ్ళు, దైవత్వం, అఘోరాలు, క్షుద్ర పూజలు, మైథలాజికల్, సూపర్ నేచురల్ ఎలిమెంట్స్ టచ్ చేసినట్లు తెలుస్తోంది.

'గామి'లో విశ్వక్ సేన్ అఘోరా పాత్రలో కనిపిస్తుండగా.. 'భీమా' ట్రైలర్ లో రెండో గోపీచంద్ పాత్ర శివ పూజలు చేస్తున్నట్లు కనిపించింది. రెండు సినిమాలు కూడా విజువల్, మ్యూజిక్, టెక్నికల్ పరంగా థియేటర్ లో ఆడియన్స్ కి కొత్త అనుభూతిని ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నాయి. ట్రైలర్ వచ్చిన తర్వాతనే ఈ సినిమాల గురించి ఫిలిం సర్కిల్స్ లో చర్చ మొదలైంది.




ఇక్కడ మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. ఈ రెండు చిత్రాలకి సెన్సార్ బోర్డ్ 'ఎ' సర్టిఫికెట్ వచ్చింది. అంటే ఈ సినిమాలు పెద్దలకు మాత్రమే. 2 గంటల 27 నిమిషాల నిడివి ఉన్న 'భీమా'లో.. భారీ యాక్షన్, రక్తపాతం పాళ్లు కాస్త ఎక్కువగా ఉన్నాయట. ఇక 'గామి'లో పారలల్ గా నడిచే మరో కథ వల్ల " సర్టిఫికెట్ వచ్చిందని విశ్వక్ రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ఈ మూవీ లెన్త్ 2 గంటల 23 నిముషాలు వచ్చింది.

'భీమా' చిత్రం ఆసక్తికరమైన స్క్రీన్ ప్లేతో, ట్విస్టులతో చాలా గ్రిప్పింగ్‌గా వుంటుందని మేకర్స్ చెపుతున్నారు. 'గామి' స్క్రీన్ ప్లే కూడా చాలా గ్రిప్పింగ్‌గా వుంటుందని.. సినిమా అంతా ఎంగేజింగ్‌గా, తర్వాత ఏం జరగబోతుందనే క్యురియాసిటీ ప్రేక్షకుల్లో కలిగించేలా వుంటుందని అంటున్నారు. ఇలా చాలా విషయాల్లో సారూప్యత కలిగి ఉన్న ఈ రెండు చిత్రాలు ఒకే రోజున విడుదల అవ్వడం యాదృూఎచ్చికమే. మరి వీటిల్లో ఏ సినిమా విజయం సాధిస్తుందనేది మరికొన్ని గంటల్లో తేలిపోతుంది.










# ఈ వారం ఓటీటీ, థియేటర్ రిలీజ్‌లు




## బాక్సాఫీస్‌ను బ్లాస్ట్ చేసే సీక్వెల్స్

టాలీవుడ్ స్టార్ హీరోలు అందరూ కూడా ఇప్పుడు పాన్ ఇండియా బ్రాండ్ తో సినిమాలు చేస్తోన్న సంగతి తెలిసిందే. రెగ్యులర్ కమర్షియల్ కథలకి దూరంగా యూనివర్సల్ అప్పీల్ ఉన్న స్టోరీస్ కి పెద్దపీట వేస్తున్నారు. ఆలస్యం అయిన పర్లేదు కానీ పెర్ఫెక్ట్ స్క్రిప్ట్ తోనే రావాలని భావిస్తున్నారు. అందుకే ఒక్కో హీరో సంవత్సరాల తరబడి సినిమాలు చేస్తున్నారు. అలాగే ప్రతి మూవీకికి సీక్వెల్స్ కూడా ప్లాన్ చేసుకుంటున్నారు.

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం పుష్ప 2 మూవీ షూటింగ్ లో ఉన్నారు. రెండేళ్ల నుంచి సుకుమార్ ఈ సినిమాని చెక్కుతున్నారు. పుష్ప మూవీకి బాలీవుడ్ లో మంచి టాక్ వచ్చింది. ఏకంగా వంద కోట్లకి పైగా కలెక్షన్స్ వసూళ్లు చేసింది. పుష్పకి సీక్వెల్ గా తెరకెక్కుతోన్న పుష్ప 2పైన సుకుమార్ ప్రత్యేక శ్రద్ధ పెట్టి గ్రాండియర్ గా ఆవిష్కరించే పనిలో ఉన్నారు. ఈ సీక్వెల్ పై దేశ వ్యాప్తంగా హై ఎక్స్ పెక్టేషన్స్ ఉన్నాయి. మోస్ట్ యాంటిసిపేటెడ్ సీక్వెల్ జాబితాలో పుష్ప 2 ఉంది.

దీని తర్వాత జూనియర్ ఎన్టీఆర్, హ్రూతిక్ రోషన్ కాంబోలో అయాన్ ముఖర్జీ చేయనున్న వార్ 2పైన కూడా ఎక్స్ పెక్టేషన్స్ పీక్ లో ఉన్నాయి. దీనికి కారణం మొదటిసారి జూనియర్ ఎన్టీఆర్ బాలీవుడ్ లో చేస్తూ ఉండటమే. అలాగే మూవీలో తారక్ ఒక రా ఏజెంట్ గానే కాకుండా కాస్త నెగిటివ్ టచ్ ఉన్న పాత్రలో కనిపించబోతున్నట్లు టాక్.

నెక్స్ట్ మోస్ట్ యాంటిసిపేటెడ్ సీక్వెల్ జాబితాలో ప్రభాస్ సలార్ 2 ఉంది. శౌర్యంగపర్వం టైటిల్ తో రాబోయే ఈ సినిమా కోసం అందరూ వెయిట్ చేస్తున్నారు. డంకీ ఇంపాక్ట్ కారణంగా సలార్ బాక్సాఫీస్ పెర్ఫార్మెన్స్ కాస్తా తగ్గింది. అయిన కానీ సలార్ 2 మీద ఎక్స్ పెక్టేషన్స్ రెట్టింపు అయ్యాయి. కచ్చితంగా ఈ మూవీ ప్రశాంత్ నీల్ కేజీఎఫ్ చాప్టర్ 2 కలెక్షన్స్ బ్రేక్ చేస్తుందని అంచనా వేస్తున్నారు.

నెక్స్ట్ మోస్ట్ బజ్జింగ్ అండ్ ఎక్స్ పెక్టేషన్స్ ఉన్న సీక్వెల్ గా జై హనుమాన్ తెరకెక్కనుంది. ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో వచ్చిన హనుమాన్ కి సీక్వెల్ గా ఈ చిత్రం రాబోతోంది. మూవీలో హనుమంతుడిగా స్టార్ హీరో నటిస్తాడని డైరెక్టర్ రివీల్ చేశాడు. అలాగే భారీ బడ్జెట్ తో హైవోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్ తో పవర్ ఫుల్ కథాంశంతో మూవీ ఉంటుందని కూడా హనుమాన్ క్లైమాక్స్ తో స్పష్టం అయ్యింది. ఈ కారణంగా ఈ నాలుగు సినిమాలో మోస్ట్ యాంటిసిపేటెడ్ సీక్వెల్స్ గా ఉన్నాయని చెప్పవచ్చు.



## సూపర్ హిట్ మూవీ ఓటీటీలో స్ట్రీమింగ్

ఇటీవల మలయాళంలో రూపొందిన సినిమాలు పాన్ ఇండియా బాక్సాఫీస్ వద్ద మంచి ప్రభావం చూపిస్తున్నాయి. కొన్ని సినిమాలు థియేట్రికల్ రిలీజ్ లో జాతీయ స్థాయిలో ఆధరణ దక్కించుకోలేక పోయినా కూడా ఓటీటీ స్ట్రీమింగ్ తర్వాత పాన్ ఇండియా మూవీగా నిలుస్తున్నాయి. మలయాళ సినీ ఇండస్ట్రీ నుంచి వచ్చిన మరో సూపర్ హిట్ మూవీ 'అబ్రహం ఓజ్లర్'. ఈ సినిమాలో జయరామ్ టైటిల్ పాత్రను పోషించారు. ఇంకా అనశ్వర రాజన్, అనూప్ మీనన్, అర్జున్ అశోక్, ఆర్య సలీం, సెంథిల్ కృూఎష్ణ తదితరులు సహాయ పాత్రల్లో కనిపించారు. ఏంటంటే ఈ సినిమాలో మలయాళ మెగాస్టార్ మమ్ముట్టీ కీలకమైన గెస్ట్ రోల్ లో కనిపించాడు. ఆయన పాత్ర తో సినిమా మరో లెవల్ కి వెళ్లింది. వరుస హత్య కేసుల ఎంక్వైరీకి సంబంధించిన కథతో ఈ సినిమాను మిథున్ మాన్యూవల్ థామస్ రూపొందించాడు. ఈ ఏడాది జనవరిలో 11న ప్రేక్షకుల ముందుకు వచ్చిన అబ్రహం ఓజ్లర్ ను అప్పుడు ఎవరు పట్టించుకోలేదు. కానీ వారాలు గడుస్తున్న కొద్ది అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తూ దూసుకు పోయింది. దాదాపుగా రూ.40 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఓటీటీ స్ట్రీమింగ్ కోసం మలయాళ ప్రేక్షకులు మాత్రమే కాకుండా అన్ని భాషల ప్రేక్షకులు కూడా ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు మార్చి 20న ఈ సినిమా ను డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కేవలం మలయాళంలోనే కాకుండా అన్ని భాషల్లో కూడా స్ట్రీమింగ్ చేసే అవకాశం ఉంటుందని సమాచారం అందుతోంది.

# గుణసుందరి







## చిత్ర విశేషాలు

★ దీనికి స్ర్కీన్ప్లే కేవి రెడ్డి, కే కామేశ్వరరావులు అందించారు. దర్శ్క నిర్మాత కేవి రెడ్డి గారైనా కమలాకర కామేశ్వరరావు, డి.బి.జి తిలక్లు ఈ చిత్రానికి దర్శకులుగా పనిచేసారు

★ కథను, మాటలు, పాటలను అందించినది పింగళి నాగేంద్రరావు

★ ప్రొడక్షన్, పంపిణీ, నిర్మాణం వాహినీ సంస్థ

★ కళాదర్శకుడు, కెమేరా మార్కస్ బార్ట్లే

★ సంగీత దర్శకుడు ఓగిరాల రామచంద్రావు

★ నేపథ్య గాయకులు పి.లీల, ఘంటసాల, టి.జి.కమలాదేవి, టి.కనకం, పి.కృాష్ణమూర్తి

★ నృాత్యాలు పసుమర్తి కృాఎష్ణమూర్తి

★ కళా దర్శకుడు కె.నాగేశ్వరరావు

## పాత్రధారులు

★ ఉగ్రసేన మహారాజు డాక్టర్ గోవిందరాజు సుబ్బారావు

★ రూప సుందరి శాంతకుమారి

★ హేమ సుందరి మాలతి

★ గుణసుందరి జూనియర్ శ్రీరంజని

★ హరమతి గోబేరు సుబ్బారావు

★ కాలమతి రేలంగి

★ దైవాధీనం కస్తూరి శివరావు

★ వీరసేన యువరాజు వి శివరాం

★ పార్వతీ దేవి టి జి కమలాదేవి

★ మొదటి యక్షిణి హేమలత

★ రెండో యక్షిణి కనకం

★ మూడో యక్షిణి లక్ష్మీరాజ్యం

★ సింగారి సీత

★ శివుడు జంధ్యాల గౌరీపతిశాస్త్రి

**చిత్ర కథ...** ఈ కథ పార్వతీ పరమేశ్వరులు విహారం చేస్తూ వెళుతుండగా మొదలౌతుంది. ఒక యువతి ఏడుస్తూ దేవిని ప్రార్థిస్తూ ఉండటం ఆమె ప్రక్కన ఒక ఎలుగుబంటి కూర్చొని ఉండటం చూసి పార్వతి ఆమె కథ వివరించమని పరమేశ్వరుని వేడుకొం టుంది. ఆయన ఆ కథను వివరిస్తూ ఉంటాడు.

ధారానగరాన్ని పరిపాలించే రాజు ఉగ్రసేనునికి హేమసుం దరి, రూపసుందరి మరియు గుణసుందరి అనే ముగ్గురు కుమా ర్తెలు. గుణసుందరి (శ్రీరంజని)కి జన్మనిస్తూ ఆమె తల్లి చనిపోవడంతో రాజు మళ్ళీ వివాహం తలపెట్టక ముగ్గురు కుమార్తె లనూ అల్లారు ముద్దుగా పెంచు తుంటాడు. ముగ్గురు కుమార్తెలూ యవ్వనవతులైనాక ప్రజలకు పరిచయం చేసేందుకు సభకు తీసుకొస్తాడు. అక్కడ వారిని తనగురించి చెప్పమన్న వుడు పెద్దకుమా ర్తెలు తండ్రిని తాము అందరికంటె ఎక్కువగా ప్రేమిస్తా మని, గౌరవిస్తామని చెవుతారు. గుణసుందరి తాను తం డ్రిపై గౌరవం అభిమానం ఉన్నాయని కాని తను తన భర్తనే అందరి కంటే అధికంగా ప్రేమించాలని చెవుతుంది. దానితో కోపం వచ్చిన రాజు నీ భర్త ఎవరైనా ప్రేమిస్తావా అని అడుగుతాడు. ప్రేమిస్తానని చెప్పటంతో రాజ్యంలోని కుంటీ, గుడ్డీ, మూగ, చెవిటి వాళ్ళనందరినీ తెప్పించి వారిలో అన్ని అవలక్షణాలు కల ఒక ముసలి(కస్తూరి శివ రావు)ని ఇచ్చి ఆమెకు వివాహం జరువు తాడు. అదే మూహూ ర్తంలో ఆమె అక్కలకు తన మేనళ్ళుళ్ళతో వివాహం జరువు తాడు. తదనంతరం ఒకానొక సంధర్భంలో ఆ ముదుసలి వినికిడి వాక్కు బాగా ఉన్న వాడని తెలియడం, అతడు తన మేనళ్ళు ళ్ళతో వాదనలకు దిగ టం చూసిన రాజు వాళ్ళ ఉనికి సహించలేనివాడై ఇంటి నుండి పొమ్మంటాడు. అ సందర్భంలో ముసలివా నిని కొట్టబోయి పట్టు తప్పి మెట్ల పైనుండి పడి కాలుకు బలమైన గాయాలు తగులు తాయి. గుణసుందరి భర్తకు జరిగిన అవమానంతో అత డితో కలసి అతడి పల్లెకు వచ్చేస్తుంది. భర్తతో కలసి సామా న్యజీవితం గడువుతూ ఉంటుంది. ఒకరోజు నీటికై చెరు వుకు వెళ్ళిన ఆమెను ఒక యువకుడు వెంబడించి ఆమెను వివాహం చేసుకొంటానని చెవుతూ చేయి పట్టుకొంటాడు. ఆమె అతడిని చెంబుతో నుదుటిపై కొడుతుంది. ఇంటికి వచ్చి భర్తతో జరిగింది చెప్పుతుంది. తరువాత భర్త నుదుటన కూడా గాయం ఉండటం చూస్తుంది. ఒకనాడు భర్త ఆమె ఎప్పుడూ చదువుతుండే పతివ్రతల పుస్తకంలో ఆమె కథను రాసి ఆమెను వెంటాడిన యువకుని బొమ్మ వేస్తాడు. అది చూసి ఆమె ఆశ్చర్యపోయి మీరు సామాన్యులు కాదు, మారురూపాన ఉన్న ఎవరో గొప్పవారు, నన్ను పరిక్షీంచక నిజం చెప్పమని కోరుతుంది. అతడు చెరువు దగ్గర వెంటాడిన తన నిజరూ పంలో ఆమెకు కనిపిస్తాడు. తన పేరు వీరశేనుడని తను ఒక రాకుమారుడనని చెప్పి తను తన గురువు కారణంగా శాపానైకి గురియైన వైనం చెప్పి, దానిని భార్యకు తప్ప పరులు ఎవరికీ తెలియనివ్వరాదని తెలిసిన క్షణం తాను ఎలుగుబంటి గా మారిపోతానని ఎవరికీ తెలియనివ్వనని మాట తీసుకొంటాడు. గుణ సుందరి ఇంటినుండి వెళ్ళిన కొద్ది కాలానికి ఆమె తండ్రి కాలు గాయాలు పెద్దవై అధిక బాధ పడుతుంటాడు. కూతుళ్ళు అతడికి సేవచేయక సూటి పోటి మాటలని తమ భర్తల సహాయంతో తండ్రి కాలు తీసేయించే ప్రయత్నం చేస్తారు. కూతుళ్ళ గురించి నిజం తెలిసి భయపడిన రాజు మంత్రికి చెప్పి తన కాలు బాగుచేయించే మార్గం చూడమం టాడు. అంజనం ద్వారా మహేంద్రమణి తెచ్చి తాకిస్తే తగ్గుతుందని చెవుతారు పండితులు. అది తెచ్చిన వారికి తనరాజ్యాన్ని ఇస్తానని ప్రకటించమంటాడు రాజు. తండ్రి అనారోగ్యం గురించి తెలిసిన గుణ సుందరి తన భర్తను ఆ మణిని తీసుకొచ్చి తన తండ్రి అనారో గ్యాన్ని తొలగించమని వేడుకొంటుంది. వీరశేనుడు ముసలి రూవునే మణి కోసం బయలుదేరుతాడు. ఇటు రాజు పెద్ద అళ్ళుళ్ళు కూడా బయలుదేరుతారు. వీరశేనుడు మణి సాధనలో తన తెలివితేటలతో దారిలో ఎదురైన ఆపదలను గట్టెక్కి, అక్కడ ఉన్న యక్షిణులను గెలిచి తన తోడళ్ళుళ్ళతో పాటు అక్కడకు చేరుకొని అక్కడ యక్షిణి ద్వారా మంత్రం నేర్చి మహేంద్రమణిని సాధిస్తాడు. అందరూ తిరిగి వస్తుండగా ఒక రాత్ర నిద్రిస్తున్న వీరశేనుడి తలపై మోది అతడిని బావిలో తోసి మణి తీసుకొని పారొపోతారు అతడి తోడళ్ళుళ్ళు ఇద్దరూ. ఇక్కడ పల్లెనుండి గుణసుందరి రాజును వెళ్ళి చూసేందుకు వెళ్ళగా ఆమె అక్కలు ఆమెను అవమానించి ఆమె భర్త గురించి అవమానంగా మాట్లాడటంతో ఆవేశంలో నిజం చెప్పేస్తుంది. అక్కడ బావిలో వీరశేనుడు బల్లూకంగా మారిపోతాడు. మణిని తీసుకొని వచ్చిన రాజు అళ్ళుళ్ళు దాని మంత్రం గాయాలను మాన్పలేకపోతారు. బల్లూకంగా మారిన వీరశేనుడు జనాలు తరుముతుంటే పల్లెకు వస్తాడు. గుణ జనాలనుండి కాపాడి తన ఇంటికి తీసుకుపోయి క్షమించ మని ఆవేశంలో చెప్పేసానని ఏడుస్తూ దేవిని ప్రార్థిస్తుంది. పార్వతీ పరమేశ్వరులు ఆమె ప్రార్ధనకు మెచ్చి కోయ రూపాలలో ఆమెను, బల్లూకాన్ని వెంటబెట్టుకొని రాజు దగ్గరకు వచ్చి వీరశేనునికి పూర్వ రూపం ఇచ్చి అతడి గురించి అందరికీ వివరిమ్చి గుణ సుందరి పాతివ్రత్య కారణంగానే తాము మెచ్చి భువికి వచ్చామని చెప్పి నిజరూపాలతో అందరికీ ధర్శనమిచ్చి అదృాశ్యమవుతారు.





సూర్యచిత్ర
www.suryaa.com
శుక్రవారం 8 మార్చి 2024

ఈ వారం సూర్యచిత్ర కథానాయిక

# మహిళా కథ చిత్రాలు

తెలుగు సినిమా తొలినాళ్లలో స్త్రీలను ఆదర్శవంతమైన భార్య లేదా తల్లిగా చిత్రీకరించేవారు. వారు విధేయులుగా, గృహస్థులుగా మరియు సద్గుణవంతులుగా చిత్రీకరించబడ్డారు మరియు వారి ప్రధాన ఉద్దేశ్యం వారి భర్తలు మరియు పిల్లలకు మద్దతు ఇవ్వడం. వారి పాత్రలు తరచుగా పాడటం మరియు నృత్యం చేయడానికి మాత్రమే పరిమితం చేయబడ్డాయి మరియు వారికి చాలా అరుదుగా గణనీయమైన పాత్రలు ఇవ్వబడ్డాయి. స్త్రీలు తరచుగా మూస పాత్రలలో చూపబడతారు మరియు వారి పాత్రలలో లోతు మరియు సంక్లిష్టత లేదు. అయితే, 1960ల ఆగమనంతో, తెలుగు సినిమా మహిళలను మరింత ప్రగతిశీల పాత్రల్లో చూపించడం ప్రారంభించింది. 1960లు మరియు 1970లలోని చలనచిత్రాలు స్త్రీలను స్వతంత్రంగా మరియు దృఢ సంకల్పంతో, సాంప్రదాయ లింగ పాత్రల నుండి విడిచిపెట్టాయి. 'గుండమ్మ కథ' మరియు 'మాయాబజార్' వంటి చిత్రాలలో కనిపించే విధంగా స్త్రీలను ప్రాథమిక జీవనోపాధిగా చిత్రీకరించడం సమాజంలో ప్రబలంగా ఉన్న సాంప్రదాయ పితృస్వామ్య విలువలను సవాలు చేసింది.

1980లు మరియు 1990లలో మహిళలు మరింత విభిన్నమైన పాత్రల్లో నటించారు. స్త్రీ పాత్రల సంప్రదాయ మూస పద్ధతులకు దూరంగా ఉంటూ స్త్రీలను విద్యావంతులుగా మరియు విజయవంతమైన నిపుణులుగా చూపించారు. 'కర్తవ్యం' మరియు 'అంకురం' చిత్రాలు స్త్రీలను దృఢ సంకల్పం మరియు స్వతంత్రులుగా, సామాజిక అణచివేతకు వ్యతిరేకంగా పోరాడుతున్నాయని చిత్రీకరించాయి. 'ఆదర్శం' వంటి చిత్రాలు గృహహింసకు గురైన స్త్రీలు అనుభవించే మానసిక వేదనను ప్రదర్శించడంతో ప్రతికూల పాత్రల్లో స్త్రీ చిత్రణ కూడా మరింత సూక్ష్మంగా మారింది. మహిళలు సంక్లిష్టమైన మరియు బహుళ-డైమెన్షనల్ పాత్రలలో చూపించబడ్డారు, వారి పాత్రలు మరింత లోతు మరియు సూక్ష్మభేదాన్ని ప్రదర్శిస్తాయి. 'స్వగతం' మరియు 'శశిరేఖా పరిణయం' వంటి సినిమాలు స్త్రీలను సంబంధాలలో సమాన భాగస్వాములుగా చిత్రీకరిస్తాయి, మగ ఆధిపత్యం అనే సంప్రదాయ భావనను సవాలు చేస్తాయి. 'ప్రతిఘటన' మరియు 'పోతే పోనీ' వంటి చిత్రాలతో అవినీతి మరియు అన్యాయానికి వ్యతిరేకంగా పోరాటంలో మహిళల పాత్రను హైలైట్ చేస్తూ స్త్రీలను మార్పుకు ఏజెంట్లుగా చిత్రీకరించారు. సాంప్రదాయ పితృస్వామ్య విలువలను అభివృద్ధి చేయడం మరియు సవాలు చేయడం కొనసాగించడం మరియు మహిళలను మరింత సాధికారత మరియు ప్రగతిశీల పద్ధతిలో చిత్రీకరించబడటం తెలుగు సినిమాకి చాలా అవసరం. భారతదేశం పురుషాధిక్యం దేశంగా ఉండేది. ఏ రంగంలోనైనా మహిళలను చిన్న చూపు చూసేవారు. అయితే దేశం అభివృద్ధి చెందుతున్న కొద్దీ పరిస్థితులు మారుతూ వచ్చాయి.

## 1. అంతులేని కథ

అంతులేని కథ 1976 లో కె. బాలచందర్ దర్శకత్వంలో విడుదలైన సినిమా. ఇందులో జయప్రద, రజినీ కాంత్, కమల్ హాసన్, సరిత, నారాయణ రావు ముఖ్యపాత్రలు పోషించారు. మధ్య తరగతి ఇంటిలో తండ్రిలేని కుటుంబాన్ని పనికిమాలిన వారికోసం, చాదస్తాలతో డబ్బు తగలేసే వారికోసం ఉద్యోగం చేస్తూ ఒక దృఢమైన అమ్మాయి అనుభవించే యాతనలపై సాగిన చిత్రం. ఈ సినిమా అప్పట్లో విశేషంగా ప్రజాదరణ పొందింది.

## 2. మయూరి




ఇది ఒక క్లాసికల్ డ్యాన్సర్ (సుధా చంద్రన్) రియల్ స్టోరీ, ఆమె ఒక ప్రమాదంలో తన కాలును పోగొట్టుకుంటుంది. అయితే డాన్స్ ను మాత్రం విడిచిపెట్టదు. తర్వాత ఆమె తిరిగి డాన్సర్ గా పోరాడుతుంది. ఈ చిత్రంలో స్వయంగా నటించిన సుధా చంద్రన్ తన నటనకు ప్రశంసలు అందుకుంది. ఈ సినిమా ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచింది.

## 3. కర్తవ్యం

డేరింగ్ డాషింగ్ లేడీ పోలీస్ ఆఫీసర్ కిరణ్ బేడీ జీవితం ఈ చిత్రానికి స్ఫూర్తి. అప్పట్లో పోలీస్ సినిమాలకు కొత్త నిర్వచనం చెప్పిన విజయశాంతి సినిమాతో పావులర్ అయింది. ఈ సినిమా తర్వాత విజయ్ శాంతి మరిన్ని ఉమెన్ ఓరియెంటెడ్ సినిమాల్లో నటించింది.

## 4. ఒసేయ్ రాములమ్మ

ఉమెన్ ఓరియెంటెడ్ సినిమాల పేరు చెప్పగానే గుర్తొచ్చే సినిమా ఈ ఒసేయ్ రాములమ్మ. ఓ గిరిజన యువతి భూస్వామ్యులతో ఎలా పోరాడిందన్నదే ఈ చిత్రం. దాసరి నారాయణరావు అద్భుతమైన దర్శకత్వంతో పాటు విజయశాంతి మెస్మరైజింగ్ నటన సినిమా విజయానికి కీలకం. ఈ చిత్రం ఎన్నో బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొట్టింది. అప్పటి నుంచి విజయశాంతి ఉమెన్ ఓరియెంటెడ్ సినిమాలకు కేరాఫ్ గా నిలిచింది.

## 5. అమ్మ రాజీనామా



అమ్మ రాజీనామా 1991లో దాసరి నారాయణరావు దర్శకత్వంలో విడుదలైన ఓ కుటుంబ కథా చిత్రం. జీవితాంతం కుటుంబం కోసం కష్టపడే తల్లి తన విలువను గుర్తించని వారి మధ్య ఒక్కసారిగా తన బాధ్యతలు మానేస్తే ఏమవుతుందో తెలిపే కథ ఇది. మహిళల జీవితాలు ప్రధాన ఇతివృత్తంగా తీసుకుని దాసరి చేసిన సినిమాలలో ఇది తొలివరుసలో ఉంటుంది. ఉమెన్ ఓరియెంటెడ్ సినిమాలలో ఇది కూడా చెప్పుకోదగ్గది.

## 6. శివరంజని

సహజ నటి జయసుధ నటించింది. సినీ నటి ఎదుగుదల, పతనానికి సంబంధించిన విషాద చిత్రమిది. వివిధ రకాల పరిస్థితుల మధ్య ఒక సినీ నటి జీవితం ఎలా ఉంటుందో ఈ సినిమాలో చూపించారు. ఈ సినిమాలో జయసుధ తన నటనతో అందర్నీ భావోద్వేగానికి గురి చేశారు.

## 7. అమ్మోరు

ఉమెన్ ఓరియెంటెడ్ సినిమాల్లో మరొక చెప్పుకోదగ్గ చిత్రం అమ్మోరు. కొత్తగా పెళ్లయిన అమ్మాయి ఒక దుష్ట మాంత్రికుడు నుంచి తనను, తన కుటుంబాన్ని రక్షించుకోవడమే ఈ చిత్ర కథ. సౌందర్య ఈ సినిమాలో తన నటనతో అందర్నీ ఆకట్టుకుంది, ఆమె పాత్రను వ్రాసిన విధానం చాలా అద్భుతంగా ఉంటుంది. అమ్మోరు పాత్ర లో రమ్యకృష్ణ నటనకూ మంచి గుర్తింపు వచ్చింది. ఇప్పటికీ ఈ సినిమాకు క్రేజ్ తగ్గలేదు. కోడి రామకృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహించారు.

## 8. అరుంధతి

ఒక ధైర్యవంతురాలైన రాణి, ఆమె మనవరాలు వారి రాజవంశంలోని వ్యక్తులను బాధించే మాంత్రికుడి ఎదురించి కుటుంబాన్ని కాపాడుకోడమే ఈ సినిమా కథ. అనుష్క శెట్టి లైఫ్ టైమ్ పెర్ఫార్మెన్స్ ఇచ్చింది ఈ సినిమాలో. కోడి రామ కృష్ణ సినిమాను తీసిన విధానం పై ప్రశంసలు అందుకున్నారు. అంతేకాదు, ఈ మూవీ అప్పట్లో బ్లాక్ బస్టర్ గా నిలిచింది.

## 9. అనసూయ

నటి భూమిక నటించిన ఈ సినిమా మంచి హిట్ ను అందుకుంది. ఒక సినిమా సైకోటిక్ లవ్ ఫెయిల్యూర్ ఆధారంగా రూపొందించబడినప్పటికీ, భూమిక చావ్లా అద్భుతమైన నటనతో సినిమా ఇంకా ఉత్కంఠగా సాగుతుంది. సైకో థ్రిల్లర్ జోనర్ లో తెరకెక్కిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో సైకో ను భూమిక ధైర్యంగా ఎదుర్కొనే సన్నివేశాలు ఇన్స్పైరింగ్ గా ఉంటాయి.

## 10. అనుకోకుండా ఒక రోజు

దర్శకుడు చంద్రశేఖర్ ఏలేటి దర్శకత్వంలో వచ్చిన సినిమా ఇది. ఈ సినిమాలో చార్మీ కౌర్ సహస్ర అనే అమ్మాయి పాత్రలో బ్రిలియంట్ గా నటించింది. ఒక రోజు సహస్ర దారి తప్పుతుంది. అక్కడ నుంచి అనుకోకుండా కొన్ని క్రైమ్స్ లలో ఇరుక్కుంటుంది. వాటి నుంచి ఆ అమ్మాయి తెలివిగా ఎలా తప్పించుకుంది అనేదే కథ. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది.

## 11. మహానటి

అలనాటి నటి సావిత్రి జీవితం ఆధారంగా తెరకెక్కిన సినిమా ఇది. ఈ సినిమాలో సావిత్రి పాత్రలో నటి కీర్తి సురేష్ నటించింది. ఈ సినిమాలో సావిత్రి జీవితంలో జరిగిన అనేక విషయాలను తెరపై చూపించిన విధానం అద్భుతంగా ఉంటుంది. కీర్తి సురేష్ నటనకు ప్రేక్షకులు ఫిదా అయిపోయారు. ఈ సినిమా తో కీర్తి సురేష్ కు నటి గా మంచి గుర్తింపు వచ్చింది.

## 12. యశోద

రీసెంట్ టైమ్ లో వచ్చిన ఉమెన్ ఓరియెంటెడ్ సినిమాల్లో చెప్పుకోదగ్గది ఈ సినిమా. నటి సమంత గతంలోనూ ఓ బేబి వంటి ఉమెన్ ఓరియెంటెడ్ సినిమాలతో ఆకట్టుకుంది. తర్వాత మళ్లీ యశోద సినిమాలో పవర్ ఫుల్ యాక్షన్ తో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ సినిమాలో సమంత నటన ఎంతో అద్భుతంగా ఉంటుంది. భగవంత్ కేసరి మహిళా సాధికారతను హైలైట్ చేస్తూ తెరకెక్కిన చిత్రం మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుంటున్నారు. సినిమా రంగంలో కూడా మార్పులు వచ్చాయి. మహిళలే ప్రధాన పాత్రలో నటించి మెప్పించిన సినిమాలు ఎన్నో ఉన్నాయి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇక్కడ కొన్ని ఉమెన్ ఓరియెంటెడ్ సినిమాలను సూచిస్తున్నాం. ఇవి తప్పకుండా మీ గుండెను తాకుతాయి.

# నాటి బాల నటులే నేటి సూపర్ స్టార్లు



**ప్రేక్షకులపై శాశ్వత ప్రభావాన్ని చూపిన ప్రతిభావంతులైన బాల నటులు భారతదేశంలో ఉన్నారు. తమ ప్రతిభ ఆకర్షణతో హృాఎదయాలను దోచుకుంటూ అసాధారణ నట ప్రదర్శనలను అందించారు. వారి ప్రతిభ, అంకితభావం, కృాఎషి వారి విజయాలకు బాటలు వేసాయి. 10 సంవత్సరాల లోపు వయసులో బాలనటులుగా ప్రవేశించి గొప్ప స్థాయికి ఎదిగిన వారి గురించిన స్టోరి ఇది.**

పరిశ్రమలో గొప్ప స్టార్ డమ్ ని కొనసాగించిన శశికపూర్, కమల్ హాసన్, ఆలియా భట్ లాంటి తారలు 6 సంవత్సరాల వయసులో నటనలో ప్రవేశించారు. అమీర్ ఖాన్ 8 ఏళ్ల వయసులో 'యాదోంకి భారత్' చిత్రంతో బాలనటుడిగా అడుగులు వేసారు. శ్రీదేవి 4 ..తనూజ 4 ఏళ్ల వయసుకే నటీమణులు అయ్యారు. తమ సంపాదనతో కుటుంబాన్ని పోషించారు.

**హృాతిక్ రోషన్**

హృాఎతిక్ రోషన్ ఇప్పుడు బాలీవుడ్ అగ్ర కథానాయకుల్లో ఒకరు. గ్రీక్ గాడ్ గా యువతరం హృాఎదయాల్లో నిలిచి ఉన్నాడు. ఖాన్ లకు ధీటుగా బాక్సాఫీస్ విజయాలను సాధించే సత్తా ఉన్న హీరో అతడు. హృాఎతిక్ కేవలం 6 సంవత్సరాల వయస్సులో నటనలోకి అడుగుపెట్టాడు. 1980లో 'ఆషా' చిత్రంలో చైల్డ్ ఆర్టిస్టా అరంగేట్రం చేశాడు. అతడు తన చిన్నతనంలో భగవాన్ దాదా- ఆప్ కే దీవానే వంటి చిత్రాలలో కూడా కనిపించాడు.

**షాహిద్ కపూర్**

షాహిద్ కపూర్ నటించిన 'ఐ యామ్ ఎ కంప్లాన్ బాయ్' ప్రకటన చాలా మందికి గుర్తుండిపోయే చిరస్మరణీయమైన ఐకానిక్ ప్రచార చిత్రం (వాణిజ్య ప్రకటన). చైల్డ్ ఆర్టిస్టా తన నట జీవితాన్ని ప్రారంభించిన అతడు ఆ తర్వాత స్టార్ హీరోగా ఎదిగాడు. కాంప్లాన్ ప్రకటనలో బాలనటుని నుండి ప్రముఖ బాలీవుడ్ నటుడిగా అతని ప్రయాణం నిజంగా చెప్పుకోదగినది.

**అమీర్ ఖాన్**

1973లో తన మామ నాసిర్ హుస్సేన్ దర్శకత్వం వహించిన తొలి చిత్రం 'యాదోన్ కి బారాత్'తో బాలీవుడ్లో అమీర్ ఖాన్ ప్రయాణం ప్రారంభమైంది. 1988 చిత్రం 'ఖయామత్ సే ఖయామత్ తక్'లో తన అద్భుతమైన పాత్రతో విస్తృాఎతమైన గుర్తింపు మరియు ప్రశంసలు పొందాడు. చేసే పనిలో అతడి అంకితభావం, సామాజిక కారణాలలో అతడి ప్రమేయం .. అర్థవంతమైన సినిమాని రూపొందించడంలో అతడి సామర్థ్యం బాలీవుడ్ లో అత్యంత గౌరవనీయమైన ప్రభావవంతమైన నటులలో ఒకరిగా స్థాయిని పటిష్టం చేశాయి.

**సంజయ్ దత్**

సంజయ్ దత్ నటనా జీవితం అనేక దశాబ్దాలుగా విస్తరించి ఉంది. అతడు తన ఫిల్మోగ్రఫీలో విభిన్నమైన పాత్రలను పోషించాడు. తన యాక్షన్-ప్యాక్డ్ పెర్ఫామెన్స్.. హాస్య పాత్రలకు విస్తృాఎతంగా పాపులరయ్యాడు. చిత్ర పరిశ్రమలో అతని ప్రయాణం 1981 చిత్రం 'రాకీ'తో మొదలైంది. వాస్తవానికి తన తండ్రి సునీల్ దత్ దర్శకత్వం వహించిన 1971 చిత్రం 'రేష్మా ఔర్ షేరా'లో చైల్డ్ ఆర్టిస్టా సినీరంగ ప్రవేశం చేశాడు.

**నీల్ నితిన్ ముఖేష్**

నీల్ నితిన్ ముఖేష్ మేటి ప్రతిభావంతుడైన నటుడు. విజయ్ (1988), జైసీ కర్ణి వైసీ భర్ణి (1989) వంటి చిత్రాలలో చైల్డ్ ఆర్టిస్టా తన నటనా ప్రయాణాన్ని ప్రారంభించాడు. ఈ ప్రారంభ నటప్రదర్శనలు పరిశ్రమలో అతడి కెరీర్కు పునాది వేసాయి. కామర్స్లో విద్యాభ్యాసం పూర్తి చేసిన తర్వాత నీల్ నితిన్ ముఖేష్ 2007లో వచ్చిన 'జానీ గద్దర్' చిత్రంలో యువ నటుడిగా అరంగేట్రం చేశాడు.

**టాలీవుడ్ నుంచి 10 ఏళ్ల లోపు..**

టాలీవుడ్ నుంచి 10 ఏళ్ల లోపు వయసులో నటులు అయిన వారు ఎందరు ఉన్నారు? ఈ ప్రశ్నకు సమాధానం ఆసక్తికరం. మహేష్, అఖిల్ సహా పలువురు 10ఏళ్ల లోపే నటులు అయ్యారు. మహేష్ ఇప్పుడు ఇండస్ట్రీలో పెద్ద స్టార్. అఖిల్ కెరీర్ పరుగులో బిగ్ విన్ కోసం ప్రయత్నాల్లో ఉన్నాడు.

తెలుగు సినీ పరిశ్రమలో చైల్డ్ ఆర్టిస్టులుగా కెరీర్ ప్రారంభించి పెద్ద స్టార్లు ఎదిగిన వారున్నారు.

దాసరి నారాయణరావు దర్శకత్వం వహించిన కృాఎష్ణ చిత్రం 'నీడ' (1979)లో నటించినప్పుడు మహేష్ బాబుకు కేవలం ఆరేళ్లు. ఫ్యామిలీ డ్రామాల్లో చురుకైన పిల్లవాడిగా నటించాడు. నటుడిగా అరంగేట్రం చేసి ఆ తర్వాత పోరాటం,శంఖారావం, బజార్ రౌడీ, ముగ్గురు కొడుకులు, గూఢచారి 117, కొడుకులు దిద్దిన కాపురం, అన్న తమ్ముడు వంటి పలు హిట్ చిత్రాలలో నటించారు. 1999లో కె రాఘవేంద్ర దర్శకత్వం వహించిన 'రాజ కుమారుడు' సినిమాతో హీరోగా అరంగేట్రం చేశారు. ఇప్పుడు మహేష్ తెలుగు సినిమా -జాబితా స్టార్లలో ఒకడు. రాజమౌళి దర్శకత్వంలో సినిమాతో పాన్ ఇండియా స్టార్ గా ఎదగనున్నాడు.

1990లో మణిరత్నం దర్శకత్వం వహించిన 'అంజలి'లో అర్జున్ పాత్రలో తన నటనకు జాతీయ అవార్డుకు ఎంపికైన అతి పిన్న వయస్కుడైన నటుడు తరుణ్. ఈ సినిమాలో తన పాత్రకు, అలాగే 'మనసు మమత'లో నటనకు ఉత్తమ బాలనటుడిగా నంది అవార్డు కూడా అందుకున్నాడు. బుజ్జిగాడి బాబాయి, సూర్య ఐపీఎస్, పిల్లలు దిద్దిన కావురం, ఆదిత్య 369, తేజ, వజ్రం చిత్రాలతో హిట్ కొట్టాడు. కె విజయ్ భాస్కర్ దర్శకత్వం వహించిన ప్రధాన తొలి చిత్రం 'నువ్వే కావాలి'తో అతడికి పెద్ద బ్రేక్ వచ్చింది. 13 అక్టోబర్ 2000న విడుదలైంది. ఈ రొమాంటిక్ కామెడీ ఒక సంవత్సరం (365 రోజులు) పాటు ప్రదర్శితమైంది. ఆ తర్వాత తరుణ్ కెరీర్ జర్నీ, వివాదాల గురించి తెలిసిందే. ప్రస్తుతం నటనకు అతడు దూరంగా ఉన్నాడు.

అఖిల్ అక్కినేని ఒక సంవత్సరం వయస్సులో సినిమాల్లో తన నటనను ప్రారంభించిన అతి పిన్న వయస్కుడిగా రికార్డులకెక్కారు. హాలీవుడ్ చిత్రం 'బేబీస్ డే అవుట్' ఆధారంగా శివ నాగేశ్వరరావు దర్శకత్వం వహించిన 'సిసింద్రీ'లో అతడు చిన్నారి బాలకుడిగా బోలెడంత మ్యాజిక్ చేసాడు. విక్రమ్ కె కుమార్ మల్టీ స్టారర్ 'మనం'లో తన తండ్రి అక్కినేని నాగార్జున, అతని సోదరుడు అక్కినేని నాగ చైతన్య సపోర్టింగ్ రోల్లో నటించిన తర్వాత అతను ఓవర్నైట్ సెన్సేషన్ అయ్యాడు. అఖిల్ -హలో వంటి అనేక స్వతంత్ర చిత్రాలలో కనిపించడం ద్వారా క్రమంగా నటుడిగా పరివర్తన చెందాడు.

తనీష్ చాలా చిన్న వయస్సు నుండి అసాధారణమైన ప్రతిభ ఉన్నవాడు. చాలా సినిమాలలో విభిన్న పాత్రలలో కనిపించాడు. కానీ 2000లో కోడి రామకృాఎష్ణ 'దేవుళ్లు'లో యువ ఆరాధకుడిగా 10 ఏళ్ల వయస్సులో అతడి నటనకు ప్రశంసలు కురిసాయి. అయితే 2008లో రవిబాబు దర్శకత్వంలో వచ్చిన నచ్చావులే చిత్రంతో తనీష్కు పెద్ద బ్రేక్ వచ్చింది. కానీ హీరోగా సుదీర్ఘ కాలం అవకాశాల్ని అందుకోలేకపోయాడు.

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ వారసులు ఇద్దరూ బాలనటులు అయ్యారు. బేబి అల్లు అర్హ చిచ్చర పిడుగు. సమంతతో కలిసి శాకుంతలం చిత్రంలో నటించేసింది. 10ఏళ్ల లోపే అర్హ నటి అయింది. అలాగే అల్లు అయాన్ కూడా అల్లరోడు అని ప్రూవ్ చేస్తూ ఇటీవల ఓ వీడియో బయటికి వచ్చింది. అల్లు అయాన్ తదుపరి 'పుష్ప 2' చిత్రంలో బాలనటుడిగా పరిచయం కానున్నాడని ప్రచారం సాగుతోంది. కానీ దీనికి సరైన ఆధారం లేదు.

# టాలీవుడ్ పాన్ ఇండియా.. నెక్స్ట్ దర్శకధీరులు వీరే...?

టాలీవుడ్ నుంచి ఇప్పటికే రాజమౌళి పాన్ ఇండియా డైరెక్టర్ గా ప్రూవ్ చేసుకున్నారు. అతని నుంచి సినిమా వస్తుంది అంటేనే వెయ్యి కోట్ల కలెక్షన్స్ లెక్కలు వేసుకోవచ్చు. ఆ స్థాయి స్టామినా ఇండియాలో ఇంకా ఏ దర్శకుడికి లేదని చెప్పాలి. రాజమౌళి స్థాయిలో కాకపోయిన టాలీవుడ్ నుంచి పాన్ ఇండియా సినిమాలతో సక్సెస్ అయిన దర్శకులు అంటే సందీప్ రెడ్డి వంగా, సుకుమార్, చందూ మొండేటి, ప్రశాంత్ వర్మ కనిపిస్తున్నారు.



సందీప్ రెడ్డి వంగా కూడా ఇప్పుడు మోస్ట్ అవైటెడ్ డైరెక్టర్ గా ఉన్నాడు. అతని సినిమాల కోసం ఆడియన్స్ క్యూరియాసిటీతో వెయిట్ చేసేలా చేసుకుంటున్నాడు. ఇక సుకుమార్ ఇప్పటికే టాలీవుడ్ లో స్టార్ డైరెక్టర్స్ లో ఒకడిగా ఉన్నాడు. పుష్ప ది రూల్ మూవీతో అతని ఇమేజ్ నెక్స్ట లెవల్ కి వెళ్తుందనే మాట వినిపిస్తోంది. ఇదిలా ఉంటే టాలీవుడ్ లో నెక్స్ట పాన్ ఇండియా స్టార్ డైరెక్టర్స్ అయ్యే సత్తా కొంతమందికే ఉందనే మాట వినిపిస్తోంది.

పెర్ఫెక్ట్ స్టోరీస్, అదిరిపోయే ఐడియాలతో మూవీస్ చేస్తోన్న దర్శకుల జాబితాలో ఐదుగురు పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వారిలో ప్రశాంత్ వర్మ ఒకరు. హనుమాన్ సినిమాతో దేశ వ్యాప్తంగా వైబ్ క్రియేట్ చేసి సూపర్ హిట్ అందుకున్నాడు. తక్కువ బడ్జెట్ లోనే పర్ఫెక్ట్ కాన్సెప్ట్, క్వాలిటీ గ్రాఫిక్స్, విజువలైజేషన్ తో హనుమాన్ మూవీ చేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. నెక్స్ట దశాబ్దానికి సరిపడా కథలని ఇప్పటికే ప్రశాంత్ వర్మ రెడీ చేసుకున్నాడు. సినిమాటిక్ యూనివర్స్ క్రియేట్ చేసి సూపర్ హీరో కథలని ఇండియన్ ఆడియన్స్ కి చూపించబోతున్నాడు.

నాగ్ అశ్విన్ కల్కి 2898ఏడీతో వండర్ క్రియేట్ చేయడానికి సిద్ధం అవుతున్నాడు. ఈ సినిమా హిట్ అయితే మాత్రం పాన్ వరల్డ్ లెవల్ లో అతని పేరు వినిపించడం గ్యారెంటీ. ఇక సుజిత్ సాహో మూవీతో పాన్ ఇండియా సినిమా చేశాడు. హిందీలో మూవీ సక్సెస్ అయ్యింది. ఓజీతో తనకంటూ మార్కెట్ క్రియేట్ చేసుకోవాలని అనుకుంటున్నాడు.

చందూ మొండేటి ఇప్పటికే కార్తికేయ 2తో పాన్ ఇండియా లెవల్ లో హిట్ అందుకున్నాడు. ఇప్పుడు తండేల్ తో మరో హిట్ కొట్టాలని భావిస్తున్నాడు. ఇది వర్క్ అవుట్ అయితే పాన్ ఇండియా డైరెక్టర్స్ జాబితాలో ఇతను చేరిపోతాడు. ఉప్పెనతో పరిచయం అయిన బుచ్చిబాబు సానా ఇంకా తనలోని పూర్తిస్థాయి టాలెంట్ ని బయటపెట్టే ఛాన్స్ రాలేదు. రామ్ చరణ్ తో చేయబోయే పాన్ ఇండియా మూవీ అతని సామర్థ్యాన్ని పరిచయం చేస్తుందని భావిస్తున్నారు. ఈ ఐదుగురు డైరెక్టర్స్ టాలీవుడ్ నుంచి నెక్స్ట పాన్ ఇండియా దర్శకులుగా సత్తా చాటబోతున్నారని సినీ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## దర్శకుడికి సౌందర్య క్షమాపణలు

సౌందర్య చనిపోయి 20 ఏళ్లు అవుతున్నా కూడా ఆమె జ్ఞాపకాల్లోనే అభిమానులు మరియు ఇండస్ట్రీ వర్గాల వారు ఉన్నారు. ఈతరం ప్రేక్షకులకు సౌందర్య గురించి పెద్దగా తెలియకపోవచ్చు. కానీ 1980 కిడ్స్ కి సౌందర్య కలల రాణి. స్టార్ హీరోలందరికి కూడా మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా సౌందర్య నిలిచింది. అలాంటి సౌందర్య ఒక దర్శకుడికి క్షమాపణలు చెప్పింది. ఆ వివరాల్లోకి వెళ్తే... రాజేందదు గజేంద్రుడు సినిమాతో సౌందర్య ను ఎస్వీ కృూఎష్ణా రెడ్డి పరిచయం చేశాడు. ఆ సినిమా హిట్ అవ్వడంతో ఇద్దరి కాంబోలో మాయలోడు, నెంబర్.1, టాప్ హీరో సినిమాలు కూడా వచ్చాయి. సూపర్ హిట్ చిత్రాలతో జోరు మీదున్న ఎస్వీ కృూఎష్ణరెడ్డి అలీ తో 'యమలీల' సినిమాకు రెడీ అయ్యాడు. ఆ సమయంలో చాలా మంది యమలీల సినిమాను అలీతో తీయడంను వ్యతిరేకించారు. అయినా కూడా కృూఎష్ణారెడ్డి తాను అనుకున్నది చేసేందుకు సిద్ధం అయ్యాడు. తనకు లక్కీ హీరోయిన్ గా నిలిచిన సౌందర్య ను యమలీల సినిమా కోసం హీరోయిన్ గా అనుకున్నాడు. కచ్చితంగా సౌందర్య ఒప్పుకుంటుందని నమ్మకంగా ఉన్న కృూఎష్ణ రెడ్డికి షాక్. ప్రస్తుతం స్టార్ హీరోలతో సినిమాలు చేస్తున్న నేను అలీతో సినిమా చేస్తే కెరీర్ పై ప్రభావం పడుతుందేమో అనే ఉద్దేశ్యంతో యమలీల సినిమాను చేసేందుకు తిరస్కరిస్తున్నట్లు చెప్పిందట. యమలీల సినిమా కు సౌందర్య నో చెప్పడంతో ఇంద్రజ ను ఎస్వీ కృూఎష్ణారెడ్డి తీసుకు వచ్చాడు. అలీతో నటించేందుకు నో అయితే చెప్పింది కానీ సౌందర్య చాలా బాధపడిందట. యమలీల సినిమా ను చేయనందుకు ఎస్వీ కృూఎష్ణారెడ్డికి క్షమాపణలు చెప్పడం తో పాటు ఆయన దర్శకత్వంలో వచ్చిన మాయలోడు సినిమాలో బాబు మోహన్ కు జోడీగా ప్రత్యేక పాటలో నటించి తన తప్పును దిద్దుకుంది. అప్పట్లో హీరోయిన్స్ అంతగా దర్శకులకు గౌరవం ను ఇచ్చేవారు. ఇప్పటి వారు ఎంత వరకు గౌరవం ఇస్తారు అనేది అందరికి తెల్సిందే.



## 15లక్షల సాయం



సూపర్ స్టార్ రజినీకాంత్ దాన గుణంలో నిజంగా సూపర్ స్టార్ అని పలు సందర్భాల్లో నిరూపించుకున్నాడు. ఇటీవల చెన్నై శివారు ప్రాంతంలో పేద వారి కోసం ఉచిత వైద్యం అందించే ఉద్దేశ్యంతో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించబోతున్నాడు అనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటి వరకు ఆ విషయాన్న రజినీకాంత్ బయటకు వెళ్లడించలేదు. ఆయన తాను చేసే సహాయం గురించి ప్రచారం అక్కర్లేదు అనుకుంటాడు. అందుకే ఆయన చేసిన సహాయాలు, దానాలు ఎక్కువగా ప్రచారం జరగలేదు. అయితే తాజాగా నటుడు లివింగ్ స్టన్ తనకు రజినీ చేసిన సాయం గురించి చెప్పాడు. లివింగ్ స్టన్ తన భార్య హార్ట్ ఆపరేషన్‌కు సంబంధించి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లుగా రజినీకాంత్ తెలుసుకున్నారట. నిమిషాల వ్యవధిలోనే లివింగ్ స్టన్ ను పిలిచి రూ.15 లక్షల ను అందించారట. ఆ డబ్బును తీసుకునేందుకు లివింగ్ స్టన్ వెనకాడుతున్న సమయంలో నీ అన్నగా ఇస్తున్నా తీసుకో అంటూ భుజం తట్టాడట. అంతటి మంచి మనసున్న మనిషి ఉంటాడా అనిపించింది. ఆయన చేసే సహాయం ఒక చేత్తో చేస్తే మరో చేతికి తెలియదు. అలాంటి సహాయం చేసే రజినీకాంత్ గారు ఇంకా ఎంతో మందికి సహాయం చేశారని ఆయన పేర్కొన్నాడు. జైలర్ సినిమాతో హిట్ కొట్టిన రజినీకాంత్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్నాడు. ఇటీవల విడుదల అయిన లాల్ సలామ్ నిరాశ పరిచినా కూడా వెనక్కి తగ్గకుండా వరుస సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్నాడు.

# డబ్బులిస్తే డ్యాన్సులు చేస్తారా...?



తాజాగా ముఖేష్ అంబానీ కొడుకు అనంత్ అంబానీ పెళ్లి వేడుకలో బాలీవుడ్ సెలబ్రెటీలు చాలా మంది సందడి చేశారు. సౌత్ నుంచి రామ్ చరణ్ దంపతులు హాజరయ్యారు. అలాగే క్రికెటర్ ధోనీ, రోహిత్ శర్మ కూడా భార్యలతో కలిసి ఈ వెడ్డింగ్ కి హాజరయ్యారు. ఓ విధంగా ఈ ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్ స్టార్స్ తో నిండిపోయింది. దేశంలోనే అపర కుబేరుడు అంబానీ ఫ్యామిలీ వేడుక అంటే సెలబ్రెటీలు రాకుండా ఎలా ఉంటారని అందరూ అనుకుంటారు.

ఈ ప్రీవెడ్డింగ్ వేడుకలో షారుఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్, అమీర్ ఖాన్ లాంటి స్టార్స్ స్టేజ్ మీద డాన్స్ లు కూడా చేశారు. ఆర్ఆర్ఆర్ లోని నాటు నాటు సాంగ్ కి చిందులేశారు. ఈ వీడియోలు వైరల్ అయ్యాయి. సోషల్ మీడియాలో అనంత అంబానీ పెళ్లి వేడుక టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారిపోయింది. అయితే కార్పొరేట్ వ్యాపారుల ఇంట్లో ఫంక్షన్స్, పెళ్లిళ్లకి హాజరైతే సెలబ్రెటీలకి కోట్ల రూపాయిల చెల్లిస్తారంట.

గతంలో కింగ్ నాగార్జున ఈ విషయాన్ని చెప్పాడు. ప్రస్తుతం ఆ వ్యాఖ్యలు మరోసారి వైరల్ అవుతున్నాయి. వ్యాపారుల ఇంట్లో జరిగే పెళ్లిళ్లకి వస్తే డబ్బులు ఇస్తామని ఆహ్వానాలు వస్తాయి. నచ్చిన వాళ్ళు వెళ్తూ ఉంటారు. నాకు కూడా అలాంటి ఆఫర్స్ చాలా సార్లు వచ్చాయి. అయితే అలా డబ్బులు తీసుకొని ఈవెంట్స్ కి వెళ్లే అలవాటు తనకి లేదని, అందుకే వచ్చిన ఆఫర్స్ ని కూడా తిరస్కరించినట్లు నాగార్జున చెప్పారు.

అయితే ఈ వేడుకల్లో అందరూ కూడా డబ్బులు తీసికొని వెళ్ళరు. కొందరు అంబానీకి సన్నిహితులుగా ఉంటారు. రామ్ చరణ్ అయితే ఒక మంచి స్నేహ భావంతోనే అక్కడికి వెళ్లినట్లు తెలుస్తోంది. ఇక రీసెంట్ గా కంగనా అనంత్ అంబానీ ప్రీవెడ్డింగ్ ఈవెంట్ లో సెలబ్రేటీలు డాన్స్ లు చేయడంపై రియాక్ట్ అయ్యింది. డబ్బులు తీసుకొని అలాంటి కార్పొరేట్ ఈవెంట్స్ కి వెళ్లి డాన్స్ లు చేసే నైజం తనది కాదు. నాకు ఆత్మగౌరవం ఉంది. నా వ్యక్తిత్వాన్ని ఎప్పటికి వదులుకోను అంటూ కామెంట్స్ చేసి పరోక్షంగా ఖాన్ త్రయంపై కామెంట్స్ చేసింది.

అనంత్ అంబానీ ప్రీవెడ్డింగ్ సెలబ్రేషన్స్ పుణ్యమా అని సెలబ్రెటీల సందడి సోషల్ మీడియాలో కనిపిస్తూ ఉంటే మీడియా ఫోకస్ మొత్తం వారిపైనే ఉంది. నాగ్, కంగనా లాంటి వారు అలాంటి ఈవెంట్స్ పై చేసిన కామెంట్స్ కూడా వైరల్ అవుతున్నాయి. వీటిని కొంతమంది సమర్ధిస్తూ ఉంటే మరికొంత మధ్య వ్యతిరేకిస్తున్నారు.

## ప్రియుడితో జంటగా శ్రీవారి చెంత

అతిలోక సుందరి శ్రీదేవి ముద్దుల కుమార్తె జాన్వీకపూర్ నేటితో 27వ వసంతంలోకి అడుగు పెట్టిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా అమ్మడి పుట్టిన రోజుని పురస్కరించుకుని అభిమానులంతా సోషల్ మీడియా వేదికగా విషెస్ తెలియజేసారు. అలాగే 'దేవర' టీమ్ సైతం జాన్విని సర్ ప్రైజ్ చేసింది. తన లుక్ కి సంబంధించిన పోస్టర్ రిలీజ్ చేసి జాన్వీకి శుభాంకాక్షలు తెలియజేసారు. ఇక జాన్వీ మాత్రం ఇదే రోజున తిరుమల శ్రీవారి సేవలో పాల్గొన్నట్లు తెలుస్తోంది. ఆమెతో పాటు సీనియర్ నటి మహేశ్వరి.. ప్రియుడు శిఖర్ పహారియా..ఓర్రి కూడా దర్శనం చేసుకున్నట్లు తెలుస్తోంది. దర్శనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఇందులో జాన్వీ కపూర్ లంగావోణీ ధరిం చింది. వైరల్ ప్రత్యేక దర్శనం అనంతరం జాన్వీ నడుచుకుంటూ వస్తుంటే అభిమానులు ఆమెని చూస్తు సర్ ప్రైజ్ ఫీలయ్యారు. ఆలయ వెలుపలకు వచ్చినా జాన్వీ కపూర్ తో సెల్ఫీలు దిగేందుకు అభిమానులు ఉత్సాహం చూపించారు. సాధారణంగా తన సినిమా రిలీజ్‌కి ముందు శ్రీవారిని తప్పక దర్శించుకుంటారు. ఈ ఏడాది జనవరిలో ఇప్పటికే ఓసారి దర్శనం చేసుకున్నారు. తాజాగా పుట్టిన రోజు కావడంతో దర్శనంకు వెళ్లింది. మంగళవారం రాత ఆమె తిరుమల చేరుకున్నట్లు తెలుస్తోంది. జాన్వీ కపూర్ తెలుగులో జూనియర్ ఎన్టిఆర్‌తో కలసి 'దేవర' సినిమాలో హీరోయిన్ గా నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఇది పాన్ ఇండియా చిత్రం. అలాగే రామ్ చరణ్ 16వ సినిమాలోనూ ఈ అమ్మడినే హీరోయిన్ గా ఫైనల్ చేసారు. ఇక హిందీలో 'బడే మియాన్ చోటే మియన్' లో నటిస్తోంది. ఇంకా అమ్మడి చేతిలో మరికొన్ని ప్రాజెక్ట్ లు ఉన్నాయి.




## ప్రభాస్..దిశా రొమాంటిక్ టచ్

టాలీవుడ్ బిగ్గెస్ట్ ప్రొడ్యూసర్స్ లో ఒకరైన అశ్వినీ దత్ ప్రభాస్ కల్కి 2898 అనే సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. 50 ఏళ్ళ అనుభవం ఉన్న వైజయంతి ప్రొడక్షన్స్ లో ఎప్పుడూ లేనంత భారీ బడ్జెట్ తో ఈ సినిమాను రూపొందిస్తున్నారు. రెండు భాగాలుగా రాబోతున్న ఈ సినిమా కోసం దాదాపుగా 550 కోట్లకు పైగానే ఖర్చు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. దర్శకుడు నాగ్ అశ్విన్ ప్రతి చిన్న విషయంలో కూడా చాలా జాగ్రత్తలు తీసుకుంటూ ఉన్నారు. ఇక ఈ సినిమా షూటింగ్ దశలో ఉండగానే అనేక రకాల కథనాలతో వైరల్‌గా మారుతోంది. ఇక సినిమా విడుదల డేట్ దగ్గర పడుతున్నప్పటికీ కూడా ప్రమోషన్స్ హడావిడి అయితే ఇంకా మొదలు కాలేదు. పర్ఫెక్ట్ టైమింగ్ లోనే సినిమా అప్డేట్స్ వదలాలి అని చిత్ర యూనిట్ ఆలోచిస్తోంది. జంట పిక్ వైరల్ ఇక ప్రస్తుతం మేకర్స్ ఒక సాంగ్స్ విషయంలో తీసుకుంటున్న జాగ్రత్తలు అయితే అన్ని ఇన్ని కావు. ఈ సినిమా టైం ట్రావెల్ నేపథ్యంలో సైన్స్ ఫిక్షన్ అలాగే ఫాంటసీ బ్యాక్ డ్రాప్‌లో తెరపైకి రాబోతున్నట్లుగా తెలుస్తోంది. అంతేకాకుండా సినిమాలో ప్రభాస్ నుంచి ఫ్యాన్స్ కోరుకునే కొన్ని మూ మెంట్స్ కూడా ఉండబోతున్నట్లు సమాచారం. ముఖ్యంగా కొన్ని డ్యాన్స్ నెంబర్స్ కూడా హైలెట్ కాబోతున్నాయట. ఇక దీపిక పదు కోనే ఇందులో మెయిన్ హీరోయిన్‌గా నటిస్తున్న విష యం తెలిసిందే. అలాగే మరొక స్పెషల్ పాత్రలో దిశా పటాని కనిపించబోతోంది. ఇక ఆమెతో ప్రభాస్ సన్నివేశాలు కూడా చాలా డిఫరెంట్ గా ఉంటాయట. ముఖ్యంగా వీరి మధ్యలో వచ్చే ఒక లవ్లీ రొమాంటిక్ సాంగ్ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని సమాచారం. ఇప్పటికే సార్డినియా ద్వీపంలో ఒక పాటను చిత్రీకరించిన మేకర్స్ చివరి పాటను చిత్రీకరించడానికి ఇద్దరూ కొత్త ప్రదేశానికి వెళ్లారు. ఉత్కంఠభరితమైన ఇటాలియన్ సముద్ర తీరాలలో అలాగే బీచ్ల నేపథ్యంలో చిత్రీకరించబడిన ఈ గొప్ప పాట సరికొత్త ఫీల్ ను కలిగించే విధంగా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. దిశా పటానీ సినిమాటో గ్రాఫర్ జోర్జ్ స్టోజిల్జ్కోవిక్తో సహా మొత్తం టీమ్,



వారి కొత్త లొకేషన్ కి వెళ్లినట్లు సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. ఈ రొమాంటిక్ సాంగ్ విజువల్గా అద్భుతమైనదిగా ఉంటుందని టాక్ వస్తోంది. ఇది ఫినిష్ అయితే, కల్కి 2898 షూటింగ్ మొత్తం ఫినిష్ అయినట్లే. దాదావు ఎడిటింగ్ వర్క్ కూడా ఫినిష్ అయ్యింది. ఇక ఫైనల్ అవుట్ ఫుట్ కూడా మరో రెండు మూడు వారాల్లో రెడీ కావచ్చుట. ఫైనల్‌గా మే 9 షెడ్యూల్ ప్రకారం సినిమాను విడుదల చేయనున్నారు.














ఐకాన్ అవార్డులు

ఫొటోలు: హర్షవర్ధన్

www.suryaa.com cinema@suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
ENTERTAINMENT UNLIMITED



హంసనందిని